సభాస్థలి ప్రదేశాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యే విజయరమణారావు

## 4న పెద్దపల్లికి సీఎం రాక

పెద్దపల్లి, నవంబర్ 27(నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 4న పెద్దపల్లికి రానున్నారు. జిల్లా కేంద్రంలోని పెద్దకల్వలలో నిర్వహించనున్న కార్యక్రమంలో గ్రూప్-4తో పాటుగా వివిధ పరీక్షల ద్వారా రిక్రూట్ అయిన 9వేల మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేయనున్నారు. పెద్ద కల్వలలో సీఎం సభ ఏర్పాట్లను కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడారు. ముఖ్యమంత్రి సభ నేపథ్యంలో స్థలాన్ని శుభ్రం చేయాలని, గురువారం ఉదయం స్టేజ్ ఏర్పాట్ల కోసం హైదరాబాద్ నుంచి ప్రత్యేక బృందం వస్తుందన్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సభ నిర్వహణకు పెద్ద కల్వలలోనే ఖాళీ స్థలాన్ని ఎంపిక చేసినట్లు ఎమ్మెల్యే విజయరమణారావు తెలిపారు. వారి వెంట పెద్దపల్లి ఆర్డీవో బీ గంగయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, తహసీల్దార్ రాజ్ కుమార్, ఆర్అండ్బీ ఈఈ భావ్ సింగ్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

### ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు

ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో అధికారులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు ఏర్పాట్లు చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి సారిగా జిల్లాకు వస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారులు, వీధులు అందంగా కనిపించేలా తీర్చిదిద్దుతున్నారు.

# షాపింగ్ కాంప్లెక్స్‌కు వీడని గ్రహణం

- 15 ఏళ్లుగా వినియోగంలోకి రాని వైనం
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా భవనం
- పార్కింగ్ వసతి లేక వ్యాపారుల విముఖత
- అడ్డుగా వెలిసిన మరిన్ని దుకాణాలతో సమస్య
- దృష్టి సారించని రామగుండం బల్దియా

గోదావరిఖనిలో నిరుపయోగంగా మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్

కోల్‌సిటీ, నవంబర్ 25: గోదావరిఖని నడిబొడ్డున ప్రధాన చౌరస్తాలోని పోచమ్మ మైదానంలో రామగుండం నగర పాలక సంస్థ 15 ఏళ్ల క్రితం నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌కు పట్టిన గ్రహణం వీడడం లేదు. వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు తొలుత రూ.5 కోట్లతో 79 గదులతో రెండంతస్తుల్లో ఈ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించారు. కానీ, ఇప్పటి వరకు ఈ కాంప్లెక్స్ వినియోగంలోకి రావడం లేదు. షాపింగ్ కాంప్లెక్స్‌కు ప్రధానంగా పార్కింగ్ వసతి లేకపోవడం, గదులు చిన్నగా ఉండడం, అద్దె రుసుం ఎక్కువగా ఉండడంతో వల్ల వ్యాపారులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. ఆ తర్వాత సుమారు మరో రూ.4 కోట్ల నిధులతోపై అంతస్తులో నిర్మాణాలు చేపట్టారు. నగర పాలక సంస్థ నిర్లక్ష్యంతో ఇప్పుడు ఆ కాంప్లెక్స్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఇప్పుడు శిథిలావస్థకు చేరి బూత్ బంగ్లాను తలపిస్తున్నది. ఇప్పటి వరకు బల్దియా అధికారులు ఐదుసార్లు టెండర్లు పిలిచినా గదులు తీసుకోవడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. ప్రస్తుతం లక్ష్మీనగర్‌లో దుకాణాల కూల్చివేతలు జరుగుతున్న క్రమంలో బల్దియా అధికారులు ఒకసారి ఈ కాంప్లెక్స్‌పై దృష్టి సారించి వినియోగంలోకి తీసుకురావాలని వ్యాపారులు డిమాండ్ చేస్తున్నారు.

లోపల తాగిపడేసిన మద్యం సీసాలు

రాజవ్వను సఖీ కేంద్రానికి తీసుకెళ్తున్న అధికారులు

# సఖీ సెంటర్‌కు రాజవ్వ

- 'నమస్తే' కథనానికి స్పందన
- కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

ముత్తారం, నవంబర్ 27: ఆ అవ్వకు దిక్కెవ్వరు? శీర్షికన నమస్తే తెలంగాణ దినపత్రికలో బుధవారం ప్రచురితమైన కథనానికి జిల్లా సంక్షేమ అధికారి పీ వేణుగోపాల్ రావు స్పందించారు. జిల్లా సఖీ సెంటర్ అడ్మిన్ స్వప్నకు వృద్ధురాలి దీనగాథను తెలియజేశారు. సఖీ కేంద్రం సభ్యులతో వచ్చి రాజవ్వ కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇవ్వగా వారు వినలేదు. దీంతో రాజవ్వను జిల్లా సఖీ కేంద్రానికి తరలించారు. రాజవ్వ దీనగాథను ప్రచురించిన నమస్తే తెలంగాణ దిన పత్రికకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలి పారు. ఇక్కడ పారామెడికల్ స్టాఫ్ స్వప్న, సీనియర్ సిటిజన్ విభాగం సభ్యులు రాజు, పోలీస్ సిబ్బంది సత్యనారాయణ, రమేశ్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

- కేసీఆర్ దీక్షా దివస్ ను విజయవంతం చేయాలి
- బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్

ధర్మారం,నవంబర్27:రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తున్నదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్ ఆరోపించారు. స్వరాష్ట్ర సాధన కోసం 2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టిన దీక్షా దివస్ ను పురస్కరించుకొని శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న కార్యక్రమ విజయవంతానికి ధర్మారంలో శ్రీధర్ అధ్వర్యంలో బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడారు. పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపు మేరకు పెద్దపల్లిలో శుక్రవారం నిర్వహించనున్న కేసీఆర్ దీక్షా దివస్ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలోని పలు గురుకుల విద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో భోజ నం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైనా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ కలుషిత ఆహారం తిని చికిత్స పొందుతూ మరణిస్తే, పోస్టుమార్టం రహస్యంగా నిర్వహించి పోలీ సు బందోబస్తు మధ్య అంత్యక్రియలు జరిపించడం ఎంతవరకు సమంజస మని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు పూస్కురు జితేందర్ రావు, గుర్రం మోహన్ రెడ్డి, కాంపల్లి చంద్రశేఖర్ ,తుమ్మల రాంబాబు, మిట్ట తిరుపతి, ఎండీ రఫీ, ఆవుల లత, ఆవుల శ్రీనివాస్, కూరపాటి శ్రీనివాస్, దేవి నళిని కాంత్, దేవి వంశీకృష్ణ, కొత్త మోహన్, దేవి మల్లేశం, అయిత వెంకటస్వామి, పాను గంటి కిషన్, ఆవుల వేణు పాల్గొన్నారు. వాంకిడి గురుకుల విద్యార్థిని శైలజ మృతి పట్ల పార్టీ నాయకులు మౌనం పాటించారు.

## గర్రెపల్లి లైబ్రరీ సందర్శన

లైబ్రరీలోని పుస్తకాలను పరిశీలిస్తున్న చైర్మన్ అన్నయ్య గౌడ్

సుల్తానాబాద్ రూరల్,నవంబర్27: గర్రెపల్లి పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన లైబ్రరీని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ బుధవారం సందర్శించారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించే పోటీ పరీక్షలకు హాజరయ్యే యువతకు అవసరమైన అన్ని రకాల పుస్తకాలు లైబ్రరీలో అందుబాటులో ఉంచుతామని అన్నయ్య గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో సుల్తానాబాద్ ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, ఎంపీడీవో దివ్యాదర్శన్ రావు, ఏఎంసీ వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్, కార్యదర్శి లచ్చయ్య ఉన్నారు.

## ధరణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

కాల్వశ్రీరాంపూర్, నవంబర్27: ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. కాల్వశ్రీరాంపూర్ తహసీల్ కార్యాలయాన్ని ఆర్డీవో గంగయ్య బుదవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులపై ఆరా తీశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో డాటా ఎంట్రీని పరిశీలించారు. పది రోజుల్లో డాటా ఎంట్రీ పూర్తవుతుందని తెలిపారు. ఇక్కడ తహసీల్దార్ వకీల్, డీటీ శంకర్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్

ధర్మారం,నవంబర్ 27: ధర్మారం మోడల్ పాఠశాల ఏడో తరగతి విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు ఎన్ ఇంద్ర ప్రియదర్శిని, ఆర్అర్చన, కె.నరేన్ కార్తికేయ రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ -14 హాకీ పోటీలకు ఎంపికయ్యారు.వీరు ఈనెల 29 నుంచి డిసెంబర్ 1 వరకు సిద్దిపేట జిల్లాలో హుస్నాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-14 ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరపున రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు. ఈ విద్యార్థులను బుధవారం పాఠశాలలో ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు బైకని కొమరయ్య ,ఎం. సంజీవరావు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## కొనుగోలు కేంద్రాల సందర్శన

ముత్తారం, నవంబర్ 27: ముత్తారం, పారుపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ వేణు శుక్రవారం సందర్శించారు. ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ముత్తారం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి సలహాలు, సూచనలు చేశారు. ఇక్కడ తహసీల్దార్ సుమన్, నాయబ్ తహసీల్దార్ షఫీ, ఆర్ఐలు శ్రీధర్, రాజబాబు, సీనియర్ అసిస్టెంట్ భవాని ప్రసాద్, రైతులు పాపారావు, రవి పాల్గొన్నారు.

## నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలి

పెద్దపల్లి టౌన్, నవంబర్27: అంతర్గాం మండలం గోలివాడకు చెందిన రైతుల భూమి ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద ముంపునకు గురైందని, నిర్వాసిత రైతులకు రావాల్సిన పరిహారం ఇప్పించాలని కోరుతూ బుధవారం పెద్దపల్లి ఆర్డీఓ గంగయ్యకు మహనీయుల ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బొంకూరి కైలాసం రైతులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కైలాసం మాట్లాడారు. గోలివాడ నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలని గత ఏడాది కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసినా, ఇప్పటికీ పరిహారం అందలేదన్నారు. నిర్వాసితులకు పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ జాడి మునిరాజు, భానుచందర్, మధునమ్మ, వెంకటమ్మ, వెంకటలక్ష్మి, కండె కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## శ్మశాన వాటికలో చెత్త తొలగింపు

సుల్తానాబాద్, నవంబర్ 27 : మున్సిపల్ పరిధిలోని పూసాల శ్మశాన వాటికలో పేరుకుపోయిన చెత్తను బుధవారం సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తొలగించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు వల్స నీలయ్య, జూలూరి అశోక్, మాటేటి సంజీవ్, మిట్టపల్లి ప్రవీన్‌కుమార్ మాట్లాడారు. ప్రజల సౌకర్యార్థం దాతల సహాయంతో శ్మశాన వాటికలో నీటి సరఫరా, లైటింగ్, గద్దెల నిర్మాణం, స్నానపు గదులు, పూల మొక్కల పెంపకం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎర్రబెల్లి సుధీర్ రావు సహకారంతో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల దాకా జేసీబీతో చెత్తాచెదారం, ముళ్లపొదలు తొలగించినట్లు వివరించారు. కార్యక్రమంలో పిట్టల వెంకన్న, పూసాల సాంబమూర్తి, కొడూరి సతీశ్, నరేందర్, హర్ష, తమ్మనవేని సతీశ్ తదితరులున్నారు.

# ముత్తారంలో మిర్చి చిల్లింగ్ యూనిట్

- రూ.40 లక్షల పెట్టుబడితో మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు
- కలెక్టర్ కోయ శ్రీహర్ష

మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, నవంబర్ 27: ముత్తారంలో పైలెట్ ప్రాజెక్టు కింద మహిళా సంఘాలతో మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు. ముత్తారంలో మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పా టు పై బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఎన్ఐఎఫ్‌టీఎం ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ మేనేజ్మెంట్(ఎన్ఐఎఫ్‌టీఎం) సహకారంతో ముత్తారంలో మహిళా సంఘాల ద్వారా రూ. 40 లక్షల పెట్టుబడితో మిర్చి పౌడర్, సాస్ తయారీ యూనిఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మిర్చి చిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు రూ. 20 లక్షలు ఎన్ఐఎఫ్‌టీఎం సంస్థ నుంచి అందజేస్తారని తెలిపారు. మరో రూ. 20 లక్షలు బ్యాంకు లింకేజీతో రుణం ఇప్పించి, యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముత్తారం, అడవి శ్రీరాంపూర్, ఓడెడ్, సీతంపేటలో 750 మంది స్వశక్తి మహిళా సంఘాల సభ్యులను గుర్తించి, వారిని వరి నుంచి మిర్చి పంట సాగు దిశగా ప్రోత్సహించాలన్నారు. డీఆర్డీవో రవీందర్, డీఏవో దోమ ఆదిరెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్, జిల్లా ఉద్యానవన శాఖాఅధికారి జగన్ మోహన్ రెడ్డి, నాబార్డ్ ఏజీఎం జయ ప్రకాశ్, అధికారులు పాల్గొన్నారు.

### ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలి

పెద్దపల్లి రూరల్, నవంబర్ 27: రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, ఆ వివరాలను ట్యాబ్ ద్వారా 100 శాతం నమోదు చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. అప్పన్నపేటలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సందర్శించి కొనుగోలు జరుగుతున్న తీరును పరిశీలించారు. తేమ శాతం 17 రాగానే కొనుగోలు చేయాలని తూకం జరిగిన తర్వాత కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు ఉండకుండా తరలించాలని అధికా రులు సిబ్బందిని ఆదేశించారు.

# పెద్దపల్లి-మంథని రహదారి వెంట ఇసుక లారీలు

- అధిక లోడుతో నిత్యం ప్రమాదాలకు కారణమవుతున్న వైనం
- ప్రేక్షక పాత్రలో అధికారులు

రాఘవాపూర్-రంగాపూర్ మధ్య నిలిపిన ఇసుక లారీలు

పెద్దపల్లి రూరల్, నవంబర్ 27: మంథని నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు పెద్ద ఎత్తున ఇసుక రవాణా సాగుతున్నది. పెద్దపల్లి-మంథని రహదారి వెంట డ్రైవర్లు సేద తీరేందుకు రోడ్డుపైనే వాహనాలను నిలిపివేస్తున్నారు. దీంతో పెద్దపల్లి-మంథని మార్గంలో ఆగి ఉన్న లారీలను తప్పించబోయే క్రమంలో నిత్యం ఏదో ఒక చోట వాహనాలు ఢీ కొని ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవలి కాలంలో పెద్దపల్లి మండలం రంగాపూర్-సబ్బితం-రాఘవాపూర్ గ్రామాల మధ్య దాదాపు కొందరు రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందగా మరి కొందరు గాయాలపాలై కోలుకున్న వారున్నారని రహదారి వెంట ఉన్న గ్రామాల ప్రజలు, ప్రయాణికులు చర్చించుకుంటున్నారు. మల్లారం నుంచి ఇసుకను రవాణా చేస్తున్న భారీ లారీల మూలంగా తారు రోడ్డు కూడా చెడిపోయి గుంతల మయంగా మారుతున్నాయి. వాటి ద్వారా కూడా ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడంతో పాటు గాయాల పాలై దవాఖాన పాలవుతున్నారు. రవాణా శాఖ అధికారులు, పోలీసులు తనిఖీలు చేసి ప్రమాదాల నియంత్రించడంలో విఫలమవుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పెద్దపల్లి మండలం రాఘవాపూర్-రంగాపూర్ శివారుల్లో రోడ్డుప్రమాదాలకు గురైన కొందరు కోమాలోకి వెళ్లగా, మరి కొందరు గాయాలపాలై ఇప్పటికీ కరీంనగర్, హైదరాబాద్‌లలోని వైద్యశాలలోల చికిత్స పొందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెద్దపల్లి- మంథని రహదారిపై లారీలు నిలిపి ఉంచకుండా, అధిక లోడుతో వెళ్తున్న లారీలపై చర్యలు తీసుకుంటూ ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## మత్స్య సహకార సొసైటీలో అవినీతి జరగలేదు

కాల్వశ్రీరాంపూర్, నవంబర్27: పందిల్ల మత్స్య సహకార సొసైటీలో ఎలాంటి అవినీతి జరగలేదని ఆ సంఘం అధ్యక్షుడు దాసరి మల్లేశ్ తెలిపారు. పందిల్ల పెద్దమ్మ దేవాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. గ్రామానికి చెందిన కందుల రాజేశం, కందుల స్వామి, పోతరవేన స్వామి, పోతరవేన మల్లేశం వారి స్వార్థ ప్రయోజనాల కోసం సొసైటీలో అక్రమాలు జరిగాయంటూ కోర్టును ఆశ్రయించడమే కాకుండా తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. బైలా ప్రకారం సొసైటీ ప్రతిష్టలకు భంగం కలిగించినందున వారి సభ్యత్వాన్ని సంఘం నుంచి తొలగించామన్నారు. సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి ప్రతి ముదిరాజ్ కుటుంబం రూ.5వేల చొప్పున విరాళం ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఆలయ నిర్మాణానికి సదరు వ్యక్తులు డబ్బులు ఇవ్వబోమని ఎదురు తిరిగి అధికారులకు తప్పుడు పిర్యాదు చేశారన్నారు. ఈ విషయమై అధికారులు విచారణ చేపట్టి సంఘంలో ఎలాంటి అవినీతి జరగలేదని తేల్చిచెప్పారని అన్నారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు కందుల మల్లేశ్, కార్యదర్శి బండి రవి, సంఘం సభ్యులు ఉన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో మేలు

ముత్తారం, నవంబర్ 27: రైతులు ఆయిల్ పామ్ సాగుతో అర్థికంగా అభివృద్ధి చెందవచ్చని మండల ఉద్యానవన అధికారి జ్యోతి అన్నారు. మండలంలోని సర్వారం, మైదంబడలో ఉన్న ఆయిల్ పామ్ పంటలను నాబార్డ్ డీడీఎం జయప్రకాశ్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సంవత్సరంలో జిల్లాలో 2000 ఎకరాల్లో ఈ పంట సాగు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించినట్లు వెల్లడించారు.ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఇక్కడ తిరుమల కంపెనీ ప్రతినిది ప్రీతమ్, రైతులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ అలవర్చుకోవాలి

జ్యోతినగర్, నవంబర్ 27: విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ వర్చుకోవాలని రామగుండం ఎస్ఐ సంధ్యారాణి పేర్కొన్నారు. రామగుండంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళల రక్షణ చట్టాలు, షీటీమ్, ఈవ్‌టీజింగ్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఎస్ఐ మాట్లాడారు. సోషల్ మీడియాకు విద్యార్థులు ఎంత దూరం ఉంటే భవిష్యత్ మంచిగా ఉంటుందన్నారు. చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిస కావొద్దన్నారు. చదువుపై దృష్టిసారించాలన్నారు.

ఓదెల నుంచి కంటి దవాఖానకు వెళ్తున్న వృద్ధులు

## 31 మందికి కంటి ఆపరేషన్లు

ఓదెల, నవంబర్ 27: ఓదెల నుంచి 31 మంది వృద్ధులను బుధవారం చల్మెడ ఆనందరావు హాస్పిటల్‌కు తరలించి కంటి ఆపరేషన్లు చేయించారు. ఓదెల మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్ ఆధ్వర్యంలో వృద్ధులను హాస్పిటల్‌కు తరలించారు. వారికి ఉచిత రవాణా సౌకర్యంతో పాటు భోజన వసతి కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ పూదరి దత్తాగౌడ్, అనురాగ్ పవార్, శుభం, గీతాంజలి డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ పల్కపాటి రాజేశ్ కుమార్, లగిశెట్టి వంశీ, డాక్టర్ సర్వర్ పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి

మాట్లాడుతున్నసివిల్ జడ్జి బీ శ్రీనివాసులు

- సీనియర్ సివిల్ జడ్జి బీ శ్రీనివాసులు..
- జడ్పీ బాలుర హైస్కూల్‌లో బాల వివాహ ముక్త్ భారత్

పెద్దపల్లి కమాన్, నవంబర్ 27 : బాల్య వివాహాలను అరికట్టి బాలికల జీవితాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జి బీ శ్రీనివాసులు అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు బుధవారం పెద్దపల్లి ప్రభుత్వ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో బాల వివాహ ముక్త్ భారత్ సదస్సును నిర్వహించి అవగాహన కల్పించారు. ఆడపిల్లలకు చిన్నతనంలో పెళ్లి చేస్తే శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. ఇంట్లో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించే ఆలోచనా శక్తి ఉండవని చెప్పారు. దీంతో బాలికల భవిష్యత్ అంధకారంలోకి వెళ్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు 18 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలని సూచించారు. బాల్య వివాహాలు చేయించిన వారికి రెండేళ్ల జైలు శిక్ష లేదా రూ. లక్ష వరకు జరిమానా ఉంటుందన్నారు. ఎవరైనా బలవంతంగా మైనర్లకు పెళ్లి చేస్తున్నారని తెలిస్తే 15100కు ఫోన్ చేయాలని, లేదా స్థానిక తహసీల్దార్, పోలీసులకు తెలపాలని బాలికలకు సూచించారు. ఇక్కడ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. మంజుల, స్కూల్ హెచ్ఎం అరుణ, ప్రభుత్వ న్యాయవాది డీవీఎస్ మూర్తి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సభ్యులు ఎన్ శ్రీనివాస్, కే సంకీర్తన, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మత్స్య సహకార సంఘం నాయకులు

# ఆర్జీ-1లో వృత్తిశిక్షణ కోర్సులు ప్రారంభం

గోదావరిఖని, నవంబర్ 27: సింగరేణి ఆర్జీ-1 కమ్యూనిటీ హాలులో బుధవారం సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతులకు, మహిళలకు సామాజిక బాధ్యత, స్వయం ఉపాధి కల్పనలో భాగంగా వృత్తిశిక్షణ తరగతులను ఆర్జీ-1 ఏరియా సేవా అధ్యక్షురాలు అనిత లలిత్‌కుమార్, ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి, రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. టైలరింగ్, మగ్గం వర్క్స్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, తదితర 15శిక్షణ కేంద్రాలను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం గత సంవత్సరం నిర్వహించిన 18 వృత్తిశిక్షణలో ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులకు 365 సర్టిఫికెట్లను అందజేశారు. ఇక్కడ ఏఐటీయూసీ డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సీఎంవో,ఐఎ ప్రతినిధి శ్రావణ్‌కుమార్, ఎస్ఓటు జీఎం గోపాల్‌సింగ్, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, హన్మంతరావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సేవా సెక్రటరీ శిరీష, సేవా జాయింట్ సెక్రటరీ భీనాసింగ్, లేడీస్ క్లబ్ సెక్రటరీ చిలుక లక్ష్మీ, సభ్యులు రశ్మిసింగ్, కళ్యాణి, ఎస్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ మేడి తిరుపతి, శిక్షకులు ఉన్నారు.

## సకాలంలో బోనస్ చెల్లించాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి

పాలకుర్తి,నవంబర్27: బసంత్‌నగర్ కేశోరాం కాంట్రాక్టు కార్మికులకు సకాలంలో బోనస్ చెల్లించాలని యూనియన్ అధ్యక్షుడు బీఆర్ఎస్ నాయకుడు కౌశికహరి పేర్కొన్నారు. బుధవారం కర్మాగారం ప్లాంట్‌హేడ్ శ్రీనివాస్‌తోపాటు, కార్మికులతో సమావేశమై బోనస్ విషయమై చర్చించారు. సోమవారం కార్మికుల సమ్మె సందర్భంగా యాజమాన్యం ఈనెల 29న ఏఎల్‌సితో చర్చించి బోనస్ ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు.

## విద్యాశాఖ మంత్రిని నియమించండి

మంథని రూరల్, నవంబర్27: రాష్ట్రంలో విద్యా, సంక్షేమ శాఖ మంత్రిని నియమించాలని బీఆర్ఎస్ మంథని మండల యూత్ లీడర్ కాసిపేట సాగర్ బుధవారం 